క్లుప్తంగా

134 మందికి పట్టాల పంపిణీ

మేడ్చల్: జీఓ 58 ద్వారా రెగ్యులరైజ్ చేసుకున్న 134మందికి పట్టాలను మంత్రి మల్లారెడ్డి అందజేస్తారని ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి తెలిపారు. ఈ నెల 10వ తేదీన మేడ్చల్‌లో నిర్వహించే కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి పాల్గొని పట్టాలను అందజేస్తారని ఆమె తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

కరెంట్ ఉండని ప్రాంతాలు

మేడ్చల్: మరమ్మతుల కారణంగా ఆదివారం మండలంలోని పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదని ఏఈ శశిధర్‌రెడ్డి తెలిపారు. మేడ్చల్ సబ్ స్టేషన్ పరిధిలోని మేడ్చల్ చెక్ పోస్ట్, పారిశ్రామిక వాడలోని పరిశ్రమలకు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

1 నుంచి రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు

పోచారం: యమ్నంపేట్‌లోని రంగనాథస్వామి ఆలయంలో వచ్చేనెల 1 నుంచి 5వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. శనివారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో చైర్మన్ కొండల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు తాగునీరు, పార్కింగ్ సదుపాయం కల్పించడంతో పాటు పారిశుధ్య పనుల కోసం ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

నాణ్యత లేని పనులు



కొండాపూర్‌లో క్యూరింగ్ చేయకుండా వదిలేసిన స్కూల్ భవనం ఫ్లోరింగ్

ఘట్‌కేసర్: కొండాపూర్ ప్రాథమిక పాఠశాలలో కాంట్రాక్టర్ నాసిరకం పనులు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మాజీ ఎంపీటీసీ గోపాల్‌రెడ్డి ఆరోపించారు. స్కూల్ ఆవరణలో శనివారం ఆయన మాట్లాడుతూ మన ఊరు–మన బడి కార్యక్రమంలో రూ.30 లక్షలతో చేపట్టిన పనుల్లో నాణ్యత లోపించిందన్నారు. పాత భవనంపై ఫ్లోరింగ్ చేసిన అనంతరం రోజుల తరబడి నీటి క్యూరింగ్ చేయడం లేదన్నారు. మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్ నాణ్యత పాటించడం లేదన్నారు.

జవహర్‌నగర్‌లో రన్ ఫర్ జీసస్



జవహర్‌నగర్: జవహర్‌నగర్‌లో పాస్టర్ ఆనంద్ ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి మంత్రి మల్లారెడ్డి హాజరై రన్ ఫర్ జీసస్ ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు, కో–ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పన్నులు ప్రభుత్వానికి.. రోగాలు ప్రజలకు..

రామంతాపూర్: గాంధీనగర్‌లోని జీహెచ్ఎంసీ మోడల్ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ వద్ద 15 రోజులుగా పొంగిపొర్లుతున్న భూగర్భ డ్రైనేజీలకు మరమ్మతులు చేయాలంటూ శనివారం ఫంక్షన్ హాల్ ఎదుట సీపీఎం కార్యకర్తలు, నేతలు నిరసన తెలుపుతూ ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా సీపీఎం సెక్రటరీ ఎర్రం శ్రీనివాస్ మాట్లాడుతూ కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ వద్ద 15 రోజులగా మురుగు రోడ్లపై పారుతోందని, అధికారులు, ప్రజాప్రతినిధులకు సమాచారం అందించినా పట్టించుకోవడం లేదన్నారు. ఫంక్షన్ హాల్‌తో వచ్చే ఆదాయం జీహెచ్ఎంసీ తీసుకోగా.. మురుగు వ్యర్థాలను మాత్రం రోడ్లపైకి వదిలి ప్రజలను రోగాలపాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పన్నులు వసూలు చేస్తున్న జీహెచ్ఎంసీ అధికారులు.. అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహించడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. సమస్యను పరిష్కరించకపోతే జీహెచ్ఎంసీ ఉప్పల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో స్థానికులు రమేష్, లలిత, సుశీల, లల్లూ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మినరల్ వాటర్ చలివేంద్రం ప్రారంభం

రామంతాపూర్: ప్రధాన రహదారిలోని విశాల్ మేఘా మార్ట్ వద్ద శనివారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ చలివేంద్రాన్ని ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, మేడ్చల్ అధ్యక్షుడు సంబు పాండయ్యగుప్తా శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఫెడరేషన్ ప్రతినిధులు రమేష్ గుప్తా, శ్రవణ్ గుప్తా, శ్రీనివాస్ గుప్తా, నగేష్ గుప్తా, కార్పొరేటర్ యుగంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జర్నీ.. ఈజీ..

- మేడ్చల్ వాసులకు తగ్గనున్న దూరభారం
- డబ్బులు ఆదాతో పాటు టైమ్ సేవ్
- మేడ్చల్ నుంచి ప్రారంభమైన ఎంఎంటీఎస్
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు



మేడ్చల్ రైల్వే స్టేషన్‌లో ఎంఎంటీఎస్ రైళ్లు

మేడ్చల్: మేడ్చల్ – సికింద్రాబాద్ రైల్వే మార్గంలో మరో కనెక్టివిటీ పెరగడంతో ప్రయాణికులు ఎంతో సౌకర్యంగా మారింది. మేడ్చల్ నుంచి సికింద్రాబాద్, ఉందానగర్ వరకు ఎంఎంటీఎస్ రైళ్ల ప్రారంభం కావడంతో ప్రయాణ సమయం తగ్గనుంది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన రైల్వే ఆధునికీకరణలో భాగంగా మూడు నాలుగేళ్ల క్రితం మేడ్చల్ లైన్‌ను డబ్లింగ్ లైన్‌గా మార్చి విద్యుదీకరణ పూర్తి చేశారు. గతంలో లోకల్ రైళ్లు ఉన్నా వాటిని రద్దు చేయడంతో మేడ్చల్ నుంచి నగరానికి రైల్వే ప్రయాణ వసతులు తగ్గడంతో రైల్వే సేవలు మేడ్చల్ ప్రజలకు దూరమయ్యాయి. తాజాగా ఎంఎంటీఎస్ రైళ్ల ప్రారంభం కావడంతో మేడ్చల్ గత వైభవం సంతరించుకుంది.

ప్రారంభమైన ఎంఎంటీఎస్ రైళ్లు..

నగరంలోని ఎంఎంటీఎస్ రెండోదశ రైళ్ల ప్రారంభోత్సవానికి, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు ప్రారంభించేందుకు ప్రధాని నరేంద్రమోదీ వచ్చి నగరంలో ఎంఎంటీఎస్ రైళ్లను వర్చువల్‌గా ప్రారంభించడంతో మేడ్చల్‌కు రైళ్ల ప్రారంభం కానున్నాయి.

తగ్గనున్న ప్రయాణ సమయం

మేడ్చల్ నుంచి నగరానికి వెళ్లాలంటే ప్రస్తుతం 44వ జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతుండటంతో ట్రాఫిక్ సమస్య కారణంగా గంటన్న నుంచి రెండు గంటల సమయం పడుతుంది. సాధారణ సమయాల్లో సులువుగా గంట సమయం పడుతుంది. ఎంఎంటీఎస్ రానుండటంతో ప్రయాణ సమయం, ప్రయాణ భారం రెండూ తగ్గనున్నాయి. 45 నిమిషాల నుంచి గంటలోపు నగరానికి చేరుకోవచ్చు. నగరంలో ఏ ప్రాంతానికి వెళ్లాలన్నా సికింద్రాబాద్ మెయిన్ పాయింట్ కావడం, సికింద్రాబాద్‌కు ఎంఎంటీఎస్ రైళ్లు వెళ్లనుండటంతో ప్రయాణం సులువు కానుంది. మేడ్చల్ నుంచి సికింద్రాబాద్ వరకు రైల్లో చార్జి రూ.10 మాత్రమే. దయానంద్‌నగర్ వరకు కేవలం రూ.5 మాత్రమే. ఆర్టీసీ బస్సులో మేడ్చల్ నుంచి సికింద్రాబాద్ వరకు రూ.35 వసూలు చేస్తున్నారు. ఏవిధంగా చూసినా రైల్వే ప్రయాణం ఆర్టీసీ ప్రయాణం కంటే భారం తక్కువే..

మేడ్చల్ నుంచి షురూ..



ప్రారంభోత్సవంలో రైల్వే అధికారులు, మున్సిపల్ చైర్ పర్సన్ దీపిక నర్సింహారెడ్డి

మేడ్చల్: నగరంలో రెండో దశ కింద ఎంఎంటీఎస్ రైలు మేడ్చల్‌లో ప్రారంభమైంది. సికింద్రాబాద్‌లో నిర్వహించిన సభలో ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా జెండా ఊపడంతో మేడ్చల్ రైల్వే స్టేషన్ నుంచి సికింద్రాబాద్‌కు రైలు ప్రారంభమైంది. మేడ్చల్‌లో రైలును పూలతో అందంగా ముస్తాబు చేశారు. మేడ్చల్‌లో రైల్వే ఉన్నతాధికారులు ప్లాట్‌ఫారంపై జెండా ఊపడంతో రైలు సికింద్రాబాద్‌కు కదిలింది. బొల్లారం ప్రాంతానికి చెందిన జ్యోతి పాఠశాల విద్యార్థులు మొదటి రోజు ప్రయాణం చేశారు. రైలు గౌడవెల్లి చేరుకోగానే సర్పంచ్ సురేందర్‌ముదిరాజ్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రైల్వే ఉన్నతాధికారులు సీనియర్ డీఎంఈ జీసన్ అహ్మద్, సీనియర్ డీఎస్ఓ వెంకట్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ దీపికనర్సింహారెడ్డి, కౌన్సిలర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంతో మందికి మేలు..

మేడ్చల్‌లో నిజాం కాలం నాటి నుంచి రైల్వే స్టేషన్ ఉంది. ఆనాడు మేడ్చల్ పరిసర ప్రజలు, పాలవ్యాపారులు, కూరగాయల వ్యాపారులు, ఇతర వ్యాపారులు, విద్యార్థులు రైల్వే సేవలనే వినియోగించుకునే వారు. ఆర్టీసీ బస్సుల సంఖ్య పెరగడం, రవాణా సౌకర్యాలు మెరుగుపడటం, రైళ్లు తక్కువగా కావడంతో మేడ్చల్ రైల్వే స్టేషన్ ఉన్నా ప్రయోజనం సున్నాగా మారింది. మేడ్చల్ రూట్లో మేడ్చల్, గౌడవెల్లి, డబీల్‌పూర్, గుండ్ల పోచంపల్లి, బొల్లారం ప్రధాన స్టేషన్లు. ఎంఎంటీఎస్ రానుండటంతో మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీల ప్రజలు, మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారింది.

పేదలకు అండగా బస్తీ దవాఖానా



జవహర్‌నగర్ అరుంధతినగర్‌లో బస్తీ దవాఖానా ప్రారంభోత్సవంలో మంత్రి మల్లారెడ్డి

మంత్రి మల్లారెడ్డి

జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని అరుంధతినగర్‌లో నిర్మించిన బస్తీ దవాఖానాను శనివారం మంత్రి చామకూర మల్లారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ.. ప్రజలందరికీ మెరుగైన వైద్య సదుపాయాలను అందజేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ముందుకెళ్తోందన్నారు. జవహర్‌నగర్‌లో మరో నాలుగు బస్తీ దవాఖానాలను మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో జవహర్‌నగర్ పీహెచ్‌సీ వైద్యాధికారి పద్మావతి, మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు, కో–ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

జవహర్‌నగర్: సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మీ, షాదీముబారక్‌తో అందజేస్తున్న ఆర్థిక సాయం ఆడబిడ్డలు ఉన్న పేదింటి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. జవహర్‌నగర్‌లోని తహసీల్దార్ మీటింగ్ కార్యాలయంలో కాప్రా తహసీల్దార్ అనిత ఆధ్వర్యంలో మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కమిషనర్ రామలింగంతో కలిసి మంత్రి మల్లారెడ్డి కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్పొరేటర్లు, కో–ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



చెక్కులను పంపిణీ చేస్తున్న మంత్రి మల్లారెడ్డి, మేయర్ కావ్య, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్

'పల్లెపల్లెకు ఓబీసీ.. ఇంటింటికీ బీజేపీ'



బోగారం గ్రామంలో కరపత్రాలను అందజేస్తూ..

కీసర: కేంద్రంలోని నరేంద్ర మోదీ నాయకత్వంలో పేదల కోసం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను పల్లెపల్లెకు ఓబీసీ.. ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో భాగంగా వివరిస్తున్నామని బీజేపీ రాష్ట్ర నేత బోగారం ఎంపీటీసీ సభ్యుడు సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. బోగారంలో బీజేపీ ఓబీసీ మండల ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన జంగాలు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ తిరుగుతూ కర పత్రాలను అందజేశారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా వినోద్ కుమార్

ఘట్‌కేసర్: యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా చౌదరిగూడకు చెందిన బండ్లగూడ క్రాంతికుమార్‌గౌడ్, మండల అధ్యక్షుడిగా కేశపావుల వినోద్‌కుమార్ శనివారం నియమితులయ్యారు. ఈ మేరకు గాంధీ భవన్‌లో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, కార్యదర్శి తరుణ్‌గౌడ్, మేడ్చల్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ వజ్రేశ్‌యాదవ్ వారికి నియామక పత్రాలు అందజేశారు. టీపీసీసీ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ అమరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజేశ్, నేతలు భోజిరెడ్డి, సుధాకర్, నర్సింగ్‌రావు, అనీల్‌గౌడ్, బాబురావు, శేఖర్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్ పాల్గొన్నారు.



నియామక పత్రం అందజేస్తున్న శివసేనారెడ్డి, వజ్రేశ్‌యాదవ్



వజ్రేశ్‌యాదవ్ నుంచి నియామకపత్రం అందుకుంటున్న నాగరాజుగౌడ్

మేడ్చల్ మండల అధ్యక్షుడిగా నాగరాజుగౌడ్

మేడ్చల్‌రూరల్: యూత్ కాంగ్రెస్ మేడ్చల్ మండల అధ్యక్షుడిగా మండలంలోని ఎల్లంపేట్ గ్రామానికి చెందిన జనగాం నాగరాజుగౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేశ్‌యాదవ్ చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు శివసేనారెడ్డి, తరుణ్‌గౌడ్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు రాహులు యాదవ్, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న సర్పంచ్ వెంకటేశ్‌గౌడ్ తదితరులు

ఘట్‌కేసర్: కొర్రెముల్ గ్రామానికి చెందిన మెట్టు గంగమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. సర్పంచ్ వెంకటేశ్‌గౌడ్ మృతురాలి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం సర్పంచ్ సొంత డబ్బులు రూ.10 వేలను అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజుముదిరాజ్, వార్డు సభ్యుడు ఆంజనేయులు, నాయకుడు నాగేశ్, బాధితులు తదితరులు పాల్గొన్నారు.

పాపయ్యనగర్‌లో..

జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ పాపయ్యనగర్‌లో నివసించే లక్ష్మారెడ్డి చిన్న కుమారుడు అనారోగ్యంతో శనివారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ వెంటనే స్పందించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కాలనీవాసులు తదితరులు ఉన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీనివాస్

ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేయాలి

ఘట్‌కేసర్: నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ టీపీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో శనివారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ డానియెల్ మాట్లాడుతూ బిస్వాస్ కమిటీ నివేదిక ప్రకారం 1.91 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేయాలని, టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్నాపత్రాల లీక్ కారకులను కఠినంగా శిక్షించాలని, నిరుద్యోగ భృతి అమలు చేయాలని, అర్హులైన బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రుణాలు అందజేయాలని, వసతి గృహంలో ఉండే విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీర్జాదిగూడ కార్పొరేషన్ కో ఆర్డినేటర్ అశోక్‌కుమార్, బోడుప్పల్ కో ఆర్డినేటర్ ప్రదీప్‌రెడ్డి, కీసర మండల ప్రధాన కార్యదర్శి మల్లేశ్‌యాదవ్, కాంతారావు, వెంకటేశ్వరావు, మహేందర్, జయరాజ్ పాల్గొన్నారు.



ఘట్‌కేసర్‌లో నిరసన చేపట్టిన కో ఆర్డినేటర్ డానియల్, పార్టీ శ్రేణులు

ఎక్కడా చెత్తాచెదారం లేకుండా చర్యలు

– నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి



నాగారంలో పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి

కీసర: నాగారం మున్సిపాలిటీలో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు చేపట్టడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని 20 వార్డుల్లో ప్రతిరోజూ పారిశుద్ధ్య కార్మికులతో పనులు చేపట్టి ఎక్కడా చెత్తచెదారం లేకుండా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. అనంతరం నాగారం మున్సిపల్‌పరిధిలోని రాంపల్లి–చర్లపల్లి, నాగారం–దమ్మయిగూడలో నాగారం మున్సిపల్ కమాన్ల ఏర్పాటు కోసం స్థలాలను పరిశీలించారు. మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అంకుషాపూర్‌లో చలివేంద్రం



చలివేంద్రం ప్రారంభిస్తున్న ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి

ఘట్‌కేసర్: అంకుషాపూర్‌లో దివంగత జర్నలిస్ట్ నర్సింగ్‌రావు జ్ఞాపకార్థం ముచుకుంద ఫౌండేషన్ చిలక గణేశ్ ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. అంబలి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో శ్రీశైలం, శివ, నరసింహాచారి, సాయికుమార్, మధు పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

అల్వాల్: పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి దోహదపడతాయని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని దుర్గా మసీదు సయ్యద్ సాదత్ ప్రారంభోత్సవానికి ఆయన కార్పొరేటర్లు రాజ్ జితేంద్రనాథ్, చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అసర్ నమాజ్ ఖిరాత్‌వాజ్ ఖితాబత్ వేడుకను నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ పరుశురాం, నాయకులు అనిల్‌కిషోర్‌గౌడ్, మసీద్ కమిటీ సభ్యులు సయ్యత్ అతిక్‌పాషా, హమత్, సిరాజ్, అయూబ్‌ఖాన్, ఇషాక్‌ఖాన్, షేక్ గౌస్, సయ్యద్ ఆరిఫ్, సయ్యద్ కౌసర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తుర్కపల్లి సమీపంలోని ఈద్గా వద్ద నూతన పవర్ బోరును మంజూరు చేశారు. అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కార్పొరేటర్లు

అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలి



మాట్లాడుతున్న నందికంటి శ్రీధర్

మల్కాజిగిరి: మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధిపై ఎమ్మెల్యే శ్వేతపత్రం విడుదల చేయాలని కాంగ్రెస్ మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ డిమాండ్ చేశారు. శనివారం మల్కాజిగిరిలో విలేకరులతో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో అభివృద్ధి చేశామని చెబుతున్న మాటలకు.. క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని అన్నారు. సుమారు 29 రోజులు నాలుగు డివిజన్లలో హాథ్ సే హాథ్ జోడో పాదయాత్ర నిర్వహించామని, ప్రజల నుంచి పలు సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయన్నారు. మల్కాజిగిరిలో కాంగ్రెస్ హయాంలోనే ఆర్‌యూబీలు మంజూరయ్యాయని, వాటిని బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తి చేశారన్నారు. బీఆర్ఎస్ నాయకులు కబుర్లు చెబుతున్నారే తప్ప పనిచేయడం లేదన్నారు. బీజేపీ నాయకులు ఏమి చేస్తారో చెప్పకుండా కాలం వెళ్లదీస్తున్నారన్నారు. గ్యాస్ ధర పెరిగినా రెండు పార్టీలు పట్టించుకోలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.500లకే గ్యాస్ బండ ఇస్తామన్నారు. ప్రజలను మోసం చేయడంలో బీఆర్ఎస్‌ను మించిన పార్టీ లేదన్నారు. 58 జీవో ద్వారా దరఖాస్తు చేసుకుంటే 59 జీవో ద్వారా క్రమబద్ధీకరణకు లక్షల రూపాయలు చెల్లించాలని నోటీసులు జారీ చేశారన్నారు. అసెంబ్లీ సాక్షిగా ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షలు ఇస్తామని చెప్పి, తర్వాత రూ.3 లక్షలు కూడా ఇవ్వలేదన్నారు. సమావేశంలో నాయకులు వెంకటేష్‌యాదవ్, వ్యాసగోని, శ్రీనివాస్‌గౌడ్, గుత్తి చందు, జోలి రమేష్, యాదగిరి, సానాది శంకర్, రాములు, అలీ, ఉమేష్‌సింగ్, వినోద్‌యాదవ్, బి.కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మశ్రీ చిట్టిపెద్ది రామశర్మకు నంది పురస్కారం

కీసర: నాగారం మున్సిపాలిటీకి చెందిన బ్రహ్మశ్రీ చిట్టిపెద్ది రామశర్మకు శిఖరం ఆర్ట్స్ థియేటర్స్ వారి శోభకృత్ నామ సంవత్సర ఉగాది పురస్కారాల్లో భాగంగా నంది పురస్కారాన్ని అందజేశారు. ఈ మేరకు నగరంలోని చిక్కడపల్లి త్యాగరాజు గానసభలో జరిగిన కార్యక్రమంలో బ్రహ్మశ్రీ చిట్టిపెద్ది రామశర్మకు రాష్ట్ర ముఖ్యసలహాదారు సముద్రాల వేణుగోపాల చారి, బీఆర్ఎస్ నేత శ్రీనివాస్‌గుప్తా, జనగామ స్పెషల్ కలెక్టర్ అరుణారెడ్డి, వేదపండితులు శ్రీవేలంకి కృష్ణశర్మ, శివకార్తీకశాస్త్రి చేతుల మీదుగా నంది పురస్కారంతోపాటు ప్రవచన భారతి బిరుదును అందించారు.



నాగారంవాసి బ్రహ్మశ్రీ చిట్టిపెద్ది రామశర్మకు నంది పురస్కారం అందజేస్తూ..

రూ.60 లక్షలతో సీసీ రోడ్డు పనులు

ఉప్పల్: ఉప్పల్ చిలుకానగర్ బాలేందర్ షాపు నుంచి పాలసత్తి వీధి బొడ్రాయి వరకు రూ.60 లక్షలతో వేస్తున్న సీసీ రోడ్డు పనులను శనివారం చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌ను కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. సీసీ రోడ్లు, ఓపెన్ నాలాల ఆధునీకరణ, డ్రైనేజీ నూతన పైపులైన్లు, తాగునీటి పైప్‌లైన్లు, డివిజన్‌లో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను దాదాపు పరిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఈ రాజ్‌కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నేత బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కొండల్‌రెడ్డి, జగన్, బాలేందర్, ఫొటో బాలు తదితరులు పాల్గొన్నారు.



చిలుకానగర్‌లో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత

రంజాన్ కానుకల పంపిణీ

కాప్రా: ఏఎస్‌రావునగర్, అణుపురంలోని జామై మజీద్ ఈ మహమ్మదీయ మసీదులో శనివారం కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషాసోమశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా దుస్తులను పంపిణీ చేశారు. మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్‌రెడ్డి, నాయకులు రవిశంకర్‌రెడ్డి, మసీదు కమిటీ అధ్యక్షుడు రియాజ్ మహమ్మద్, ఎం.ఇక్బాల్, సాదిక్, ఖదీర్, సలీంఖాన్, సబిల్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

